'ప్రభుత్వ పథకాలను కళాకారులు ప్రజల్లోకి తీసుకెళ్లాలి'

సూర్యాపేట, డిసెంబర్ 3:కళాకారులు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా నిర్వహించిన కళాకారుల నృత్య, నాటక ప్రదర్శనను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కళా ప్రదర్శనల ద్వారా సామాజిక సందేశాలను ప్రజల హృదయాలకు చేరేలా చేశారని కొనియాడారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, ఆర్డీవో వేణుమాధవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ ప్రకాశ్‌బాబు, హుజూర్‌నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి, జిల్లా అధికారులు రమేశ్‌కుమార్, మల్లేశం, శంకర్, అశోక్, రామచంద్రరావు, రాజేశ్వరరావు, కోటాచలం, శ్రీనివాసరావు, నాగరాజు బృందం పాల్గొన్నారు.

అవినీతికి పాల్పడుతున్న ఎస్‌టీఓను సస్పెండ్ చేయాలి

● డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రేపాక లింగయ్య

సమావేశంలో మాట్లాడుతున్న డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రేపాక లింగయ్య

సూర్యాపేట అర్బన్, డిసెంబర్ 3: జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఎస్‌టీఓ అవినీతికి పాల్పడుతూ ఉపాధ్యాయుల నుంచి లంచాలు వసూలు చేస్తున్నారని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు రేపాక లింగయ్య ఆరోపించారు. జిల్లా అధికారులు విచారణ జరిపి ఎస్‌టీఓను సస్పెండ్ చేయాలని కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ట్రెజరీ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది బహిరంగంగానే వసూళ్లకు పాల్పడుతున్నారని, కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని అన్నారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి.వి.రావు, వెంకటేశ్వర్లు, దశరామారావు, యోగానంద్, వేణు, రమణ, సిద్ధిక్ పాషా, క్రాంతికుమార్ పాల్గొన్నారు.

'సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలి'

మండల విద్యా వనరుల కేంద్రం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

మఠంపల్లి, డిసెంబర్ 3: సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ మండల విద్యా వనరుల కేంద్రం ఎదుట మంగళవారం మధ్యాహ్న భోజన సమయంలో మండల సమగ్ర శిక్ష ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మామిడి వీరస్వామి మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. నిరసన తెలిపిన వారిలో మండల అధ్యక్షుడు బి.బాబు, మహిళా అధ్యక్షురాలు నాగలక్ష్మి, బి.మోతీలాల్, బి.వెంకటేశ్వర్లు, మౌనిక, బాలు, సరిత తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనానికి నిధులు పెంచాలి

● ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వినయ్

మోతె, డిసెంబర్ 3: విద్యార్థుల మధ్యాహ్న భోజనానికి నిధులు పెంచాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు అక్కినపల్లి వినయ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పౌష్టికాహారం అందజేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఒక విద్యార్థికి రోజుకు రూ.8 చొప్పున ఇస్తే పౌష్టికాహారం ఎలా అందుతుందని ప్రశ్నించారు. సమావేశంలో మహేశ్, రాకేశ్, గణేశ్ పాల్గొన్నారు.

మహిళా సంఘాలకు రూ. 2.60 కోట్ల చెక్కు అందజేత

మహిళా సంఘాల సభ్యులకు చెక్కు అందజేస్తున్న చైర్మన్ ప్రకాశ్, కమిషనర్ అశోక్‌రెడ్డి

నేరేడుచర్ల, డిసెంబర్ 3: ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 22 మహిళా సంఘాలకు మంజూరైన రూ. 2.60 కోట్ల విలువైన చెక్కును మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డి చేతులమీదుగా అందజేశారు. అనంతరం పారిశుద్ధ్య స్బిబందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. బెస్ట్ శానిటేషన్ సిబ్బందిగా ఎంపికైన ఇంజమూరి యల్లమ్మను సత్కరించారు. అంతకముందు ప్రజా విజయోత్సవ ర్యాలీ నిర్వహించి పట్టణంలోని చౌరస్తా వద్ద మానవహారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కొణతం వెంకటరెడ్డి, రణపంగ నాగయ్య, కొదమగుండ్ల సరిత, అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

CHANGE OF NAME
I RAVULAKOLLU RUSHIKESH, S/o. Dayakar, R/o.H.No. 2-140/A, Kudakuda Village, Chivvemla Mandal, Suryapet District,Telangana State as per my adhar card my name is **RAVULAKOLLU RUSHIKESHAVA**

CHANGE OF NAME
I RAVULAKOLLU KARTHIKEYANI, S/o. NARSIMHA, R/o. H.No. 2-140/A, Kudakuda Village, Chivvemla Mandal, Suryapet District,Telangana State as per my adhar card my name is **RAVULAKOLLU AMUKTHYA MALYADA**

CHANGE OF NAME
I **YENAGANDHULA RAJU,** (old name) residing at H NO 9-19, pochamma wada, Alair, Yadadri Bhuvanagiri, Telangana. 508101 here by I declear that I have changed my name, date of birth as YALAGANDHULA RAJU (new name) And DOB 04/11/1975 as per Aadhar Card.

NAME CHANGE
SHAIK JANI, S/o. BABU, R/o. H.No.2-26, Seetharamapuram (Village), Chilkur Mandal, Suryapet District, Telangana State, as per pass port my mother name is **JANI BEE SHAIK** to be corrected as name **SHAIK JOHNBHE.**
NLG-

NAME CHANGE
SHAIK JANI, S/o. BABU, R/o. H.No.2-26, Seetharamapuram (Village), Chilkur Mandal, Suryapet District, Telangana State, as per pass port my wife name is **HAZEERA** to be corrected as name: **SHEIK HAZEERA**.
NLG-

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు వెలువడున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777630 | చౌటుప్పల్ : 9182777638

దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలి

● కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

దివ్యాంగ విద్యార్థికి బహుమతి అందజేస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట, డిసెంబర్ 3: దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించి భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. మంగళవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దివ్యాంగులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని నవంబర్ 9న నిర్వహించిన ఆటల పోటీల విజేతలకు ఈ సందర్భంగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, దివ్యాంగుల సంక్షేమ అధికారి నర్సింహారావు, జిల్లా అధికారులు శంకర్, కోటాచలం, రేణుక పాల్గొన్నారు.

సూర్యాపేట టౌన్: దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా పట్టణంలో దివ్యాంగుల ర్యాలీ నిర్వహించారు. అదనపు కలెక్టర్ రాంబాబు, జిల్లా వికలాంగుల సంక్షేమశాఖ అధికారి నరసింహారావు పాల్గొన్నారు.

నేరేడుచర్ల: స్థానిక జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. హెచ్ఎం బట్టు మధు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అర్వపల్లి: మండల కేంద్రంలో దివ్యాంగ విద్యార్థులకు ఆటపోటీలు ఏర్పాటు చేశారు. ఎంఈఓ బాలునాయక్ పాల్గొన్నారు.

నడిగూడెం: బృందావనపురం ప్రాథమిక పాఠశాల దివ్యాంగ విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు.

నూతనకల్: ఎమ్మార్సీ భవనంలో దివ్యాంగుల ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఎంఈవో రాములునాయక్ పాల్గొన్నారు.

పాలకవీడు: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఎంఈఓ కాటయ్య ఆధ్వర్యంలో దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. ఎంపీడీఓ లక్ష్మి, తాసీల్దార్ కమలాకర్ పాల్గొన్నారు.

కోదాడ రూరల్: స్థానిక పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్‌లో మండల పరిధిలోని దివ్యాంగ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఎంఈఓ ఎంఏ.సలీంషరీఫ్ పాల్గొన్నారు.

చింతలపాలెం: మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద జిల్లా దివ్యాంగుల సంఘం అధ్యక్షురాలు నరాల రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో దివ్యాంగులు దినోత్సవాన్ని నిర్వహించారు. ఎస్సై అంతిరెడ్డి హాజరయ్యారు.

చిలుకూరు: మండల విద్యాధికారి కార్యాలయంలో ఆటపాటల పోటీలు నిర్వహించారు. విజేతలకు ఎంఈవో గురవయ్య బహుమతులు అందజేశారు.

అనంతగిరి: మండల కేంద్రంలోని భవిత సెంటర్‌లో దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహించారు. తాసీల్దార్ హిమబిందు, ఎంఈఓ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో దివ్యాంగులకు క్రీడలు నిర్వహించారు. ఎంఈఓ రవి పాల్గొన్నారు. అదేవిధంగా అనాజిపురం ఆదర్శ పాఠశాలలో దివ్యాంగ ఉపాధ్యాయులు జి.సోమయ్య, జి.వీరారెడ్డిని ఘనంగా సన్మానించారు.

తుంగతుర్తి: స్థానిక భవిత సెంటర్ ఆధ్వర్యంలో దివ్యాంగ విద్యార్థులకు ఆటపాటల పోటీలు నిర్వహించారు. ఎంఈవో లింగయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నాగారం: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఎంఈఓ ప్రభాకర్, ఎంపీడీఓ మారయ్య తదితరులు పాల్గొన్నారు.

మేళ్లచెర్వు: మండల కేంద్రంలోని ఎంపీపీ ఎస్‌లో దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఎంఈఓ వెంకటరెడ్డి పాల్గొన్నారు.

తిరుమలగిరి: మండల కేంద్రంలో నిర్వహించిన ర్యాలీలో ఎంఈఓ శాంతయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాల్వలో జారిపడి ట్యాంకర్ డ్రైవర్ మృతి

చివ్వెంల, డిసెంబర్ 3: ఎస్సారెస్పీ కాల్వలో పడి ట్యాంకర్ డ్రైవర్ మృతిచెందిన ఘటన మండలంలోని ఉండ్రుగొండ శివారులో చోటుచేసుకుంది. ఎస్సై మహేశ్వర్ కథనం ప్రకారం.. నల్లగొండ జిల్లా కేంద్రానికి చెందిన ట్యాంకర్ డ్రైవర్ వంగాల గోపాల్ (45) సోమవారం రాత్రి హైదరాబాద్ నుంచి కోదాడకు బయలుదేరాడు. ఈ క్రమంలో సూర్యాపేట మున్సిపాలిటీ శివారులోని ఖాసింపేట వద్ద గల ఓ పెట్రోల్ బంక్‌లో తోటి ట్యాంకర్ డ్రైవర్లతో పాటు వాహనాలు నిలిపి అక్కడే భోజనాలు చేసి ఎవరి వాహనంలో వారు నిద్రించారు. మంగళవారం తెల్లవారుజామున ఉండ్రుగొండ శివారులోని స్వామి నారాయణ పాఠశాల సమీపంలో ఎస్సారెస్పీ కాల్వ వద్ద బహిర్భూమికి వెళ్లి కాల్వలో పడిపోయాడు. తోటి డ్రైవర్ల సమాచారంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. ఈ మేరకు మృతుని కుమారుడు సంతోశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై మహేశ్వర్ తెలిపారు.

ఎక్సైజ్ అధికారుల దాడులు.. బెల్లం పట్టివేత

హుజూర్‌నగర్, డిసెంబర్ 3: ఎక్సైజ్ అధికారులు మంగళవారం వేర్వేరుగా నిర్వహించిన దాడుల్లో బెల్లం, పటిక తరలిస్తూ పలువురు పట్టుబడ్డారు. చింతలపాలెం మండలం ఎర్రకుంట తండాకు చెందిన పద్మ, నర్సింహ, నాగరాజు, సుజాత అనే వ్యక్తులు 450 కిలోల బెల్లాన్ని ఆటోలో దొండపాడుకు తరలిస్తుండగా పట్టుకొని ఆటోను సీజ్ చేశారు. బెల్లం వ్యాపారి రామకృష్ణపై కేసు నమోదు చేశారు. అదేవిధంగా కొత్తతండాకు చెందిన ఐదుగురు వ్యక్తులు 3 ద్విచక్ర వాహనాలపై 350 కిలోల పటిక తరలిస్తుండగా పట్టుకున్నారు. మరో ఘటనలో మఠంపల్లి మండలం కొత్త తండాకు చెందిన బానోత్ రవీందర్ 8 లీటర్ల సారాను తరలిస్తుండగా పట్టికొని కేసు నమోదు చేసినట్లు సీఐ నాగార్జున రెడ్డి తెలిపారు. ఈ దాడుల్లో ఎస్సైలు జగన్‌మోహన్ రెడ్డి, దివ్య, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

● మండల ప్రత్యేకాధికారి జగదీశ్వర్‌రెడ్డి

కేజీబీవీలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి జగదీశ్వర్‌రెడ్డి

చివ్వెంల, డిసెంబర్ 3: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతోందని మండల ప్రత్యేకాధికారి జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి నిర్వాహకులను అడిగి మెనూ వివరాలు తెలుసుకున్నారు. ఆయన వెంట ఎంపీడీఓ సంతోశ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి విక్రమ్, ఎస్ఓ నాగలక్ష్మి ఉన్నారు.

కొత్త కానిస్టేబుళ్లకు విధులపై అవగాహన

హుజూర్‌నగర్: కానిస్టేబుళ్లకు అవగాహన కల్పిస్తున్న సీఐ చరమందరాజు

హుజూర్‌నగర్, డిసెంబర్ 3: హుజూర్‌నగర్ సర్కిల్ పరిధిలోని ఐదు పోలీసు స్టేషన్ల పరిధిలో 2024 బ్యాచ్‌కు చెందిన 31 మంది కొత్త కానిస్టేబుళ్లకు మంగళవారం పోస్టింగ్‌లు కేటాయించినట్లు సీఐ చరమందరాజు తెలిపారు. ఈ సందర్భంగా కొత్త కానిస్టేబుళ్లకు సీఐ అవగాహన కల్పించారు. ప్రజలతో ఎలా మెలగాలి, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎలా ఉపయోగించుకోవాలి, శాంతిభద్రతల పరిరక్షణ గురించి అవగాహన వివరించారు. ఐదు స్టేషన్ల ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

తుంగతుర్తి: మండల కేంద్రంలోని సర్కిల్ కార్యాలయంలో 16 మంది పురుష, ఆరుగురు మహిళా కానిస్టేబుళ్లు మంగళవారం రిపోర్ట్ చేశారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనునాయక్ మాట్లాడుతూ.. క్రిమినల్స్ పట్ల కఠినంగా వ్యవహరిస్తూనే సాధారణ ప్రజలతో స్నేహపూర్వక వాతావరణం కలిగి ఉండాలని కొత్త కానిస్టేబుళ్లకు సూచించారు. కార్యక్రమంలో ఎస్సైలు క్రాంతికుమార్, మహేంద్రనాథ్, వీరయ్య పాల్గొన్నారు.

నాగారం: నాగారం సర్కిల్ పరిధిలో నాగారం, తిరుమలగిరి, అర్వపల్లి పోలీస్ స్టేషన్లకు కొత్తగా పోస్టింగ్‌పై వచ్చిన కానిస్టేబుళ్లకు నాగారం సీఐ రఘువీర్‌రెడ్డి విధులపై అవగాహన కల్పించారు.

అన్నదానానికి దాతల సహకారం అభినందనీయం

కోదాడ రూరల్, డిసెంబర్ 3: అయ్యప్ప మాలధారుల నిత్యాన్నదానానికి దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని శ్రీఅయ్యప్పస్వామి దేవాలయ కమిటీ ప్రధాన కార్యదర్శి చల్లా రామ్మూర్తి అన్నారు. మంగళవారం ఆలయంలో మాలధారులకు అన్నదానం చేసిన దాతలు గజ్జి రాజారావు, సుజాత, రంగాకార్తీక్, అనీషా దంపతులను కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో దేవాలయ డైరెక్టర్ ఏదులాపురం శ్రీనివాస్, కొక్కు లక్ష్మీనారాయణ, గజ్జి సోమయ్య, రామనాథం, సత్యం పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో మహిళ మృతి

కోదాడ రూరల్, డిసెంబర్ 3: విద్యుత్ షాక్‌తో మహిళ మృతిచెందిన ఘటన మండల పరిధిలోని కొమరబండలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన షేక్ నస్రీన్ (28) అనే మహిళ నీటిని వేడి చేసేందుకు హీటర్ పెడుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి మృతిచెందింది. మృతురాలికి భర్త, ఇద్దరు కుమారులు ఉన్నారు.

6 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

నేరేడుచర్ల, డిసెంబర్ 3: పట్టణంలోని రామాపురం రోడ్డులో గల ఓ ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన 6 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు నేరేడుచర్ల ఎస్సై రవీందర్‌నాయక్ మంగళవారం సాయంత్రం విలేకరుల సమావేశంలో తెలిపారు. వీరమల్ల శ్రీనివాస్ అనే వ్యక్తి ఇంట్లో బియ్యం నిల్వ ఉంచినట్లు అందిన సమాచారం మేరకు దాడి చేసి 12 బస్తాలలో నిల్వ ఉంచిన బియ్యాన్ని పట్టుకున్నట్లు పేర్కొన్నారు. శ్రీనివాస్‌పై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

ఇసుక టిప్పర్ పట్టివేత

చింతలపాలెం, డిసెంబర్ 3: అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టిప్పర్‌ను ఎస్సై అంతిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం పట్టుకున్నారు. ఎస్సై కథనం ప్రకారం.. ఏపీలోని జగ్గయ్యపేట నుంచి చింతలపాలెంకు టిప్పర్‌లో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం అందడంతో చింతలపాలెం గ్రామ శివారు వద్ద పోలీసులు కాపుకాసి టిప్పర్‌ను పట్టుకున్నారు. పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

రజకుల సమస్యల పరిష్కారానికి కృషి

● తెలంగాణ రజక సేవా సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు లక్ష్మయ్య

నేరేడుచర్ల, డిసెంబర్ 3: రజకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలంగాణ రజక సేవా సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు కొమ్మరాజు లక్ష్మయ్య అన్నారు. మంగళవారం నేరేడుచర్లలో రజక సేవా సంఘం మండల నూతన కమిటీకి నియామక పత్రం అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పథకాలు రజకులకు చేరేలా కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం రజకుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పగిడిమర్రి అచ్చయ్య, ప్రధాన కార్యదర్శి చిలకరాజు సతీశ్, ఉపాధ్యక్షుడు కొమ్మరాజు శ్రీనివాస్, కోశాధికారి చిలకరాజు జానయ్య తదితరులు పాల్గొన్నారు.

మాలమహానాడు మండలాధ్యక్షుడి తొలగింపు

గరిడేపల్లి, డిసెంబర్ 3: తెలంగాణ మాల మహానాడు మండలాధ్యక్షుడు గుంటి వెంకటేశ్వర్లును పదవి నుంచి తొలగించినట్లు జిల్లా అధ్యక్షుడు పోకబత్తిని రాజేశ్ తెలిపారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. వెంకటేశ్వర్లు తెలంగాణ మాలమహానాడు సంఘానికి వ్యతిరేకంగా పనిచేస్తున్నారని తెలిపారు. త్వరలో నూతన మండలాధ్యక్షుడిని ఎన్నుకుంటామని పేర్కొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

● ఎస్ఐ మహేంద్రనాథ్

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ మహేంద్రనాథ్

నూతనకల్, డిసెంబర్ 3: సైబర్ నేరాలు, డ్రగ్స్ నియంత్రణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ మహేంద్రనాథ్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు డ్రగ్స్, సైబర్ నేరాల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. ఫోన్‌లలోఅనవసరమైన యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోవడం ద్వారా సైబర్ నేరగాళ్లు మన అకౌంట్‌లోని డబ్బులను కాజేసే అవకాశం ఉందన్నారు. వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని తెలిపారు. సైబర్ నేరగాళ్ల బారినపడితే 100 నంబర్‌కు కానీ దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్‌లో కానీ ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాములు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ అధికారుల 2కే రన్

హుజూర్‌నగర్‌లో 2కే రన్ నిర్వహిస్తున్న అధికారులు

హుజూర్‌నగర్, డిసెంబర్ 3: ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా హుజూర్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం మున్సిపల్ అధికారులు 2కే రన్ నిర్వహించారు. అనంతరం మున్సిపాలిటీ ఆవరణలో సిబ్బందికి వైద్య శిబిరం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ చేసిన ఎంఈఓ

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఈఓ కాటయ్య

పాలకవీడు, డిసెంబర్ 3: మండలంలోని హన్మయ్యగూడెం ప్రాథమిక పాఠశాలను మండల విద్యాధికారి ఇంజమూరి కాటయ్య మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు శాతం, అభ్యసన సామర్థ్యాలు, మధ్యాహ్న భోజనం పరిశీలించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు తిరుపతయ్య పాల్గొన్నారు.

బస్సు డిపోల ఎదుట ధర్నాను జయప్రదం చేయాలి

● సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ నాయకులు

నేరేడుచర్ల : మాట్లాడుతున్న సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ డివిజన్ కార్యదర్శి పల్లయ్య

నేరేడుచర్ల, డిసెంబర్ 3: ఆర్టీసీలో మూడు వేల బస్సులను తగ్గించడాన్ని నిరసిస్తూ నేడు సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ఆధ్వర్యంలో కోదాడ బస్సు డిపో ఎదుట చేపట్టే ధర్నాను జయప్రదం చేయాలని ఆ పార్టీ హుజూర్‌నగర్, కోదాడ డివిజన్ కార్యదర్శి వాస పల్లయ్య పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం కుట్రపూరితంగా బస్సులను తగ్గించి ప్రయాణికులను ఇబ్బందులకు గురి చేస్తోందని ఆరోపించారు. సమావేశంలో పీఓడబ్ల్యూ నియోజకవర్గ అధ్యక్షురాలు చందనబోయిన లక్ష్మి, ఉపాధ్యక్షురాలు సయ్యద్ రేష్మ, నియోజకవర్గ మహిళా సభ్యురాలు సందే సత్తెమ్మ, సభ్యులు బిక్షం, రంగయ్య, దేవయ్య, లక్ష్మయ్య, దుర్గమ్మ, మల్లేశ్వరి, మాలాంబి, బుచ్చమ్మ, ఫాతిమా, శైలజ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట టౌన్: నేడు సూర్యాపేట బస్సు డిపో ఎదుట నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ పట్టణ కార్యదర్శి షేక్ గులం హుస్సేన్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక లెనిన్‌నగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అని చెప్పి, బస్సుల సంఖ్యను పెంచకుండా ఉన్న బస్సులను రద్దు చేయడం ఏంటని ప్రశ్నించారు. పార్టీ నాయకులు గోగుల వీరబాబు, పుప్పాల ఉపేందర్, ఐతరాజు వెంకన్న, మోహన్, నారాయణ, ఎల్లమ్మ, పద్మ, అరుణ పాల్గొన్నారు.

ఆశ వర్కర్ల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

● సీఐటీయూ జిల్లా నాయకుడు యాకూబ్

వినతిపత్రం అందజేస్తున్న సీఐటీయూ జిల్లా నాయకుడు యాకూబ్, ఆశ కార్యకర్తలు

గరిడేపల్లి, డిసెంబర్ 3: ఆశ వర్కర్లకు వివిధ సర్వేలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని కోరుతూ సీఐటీయు జిల్లా నాయకుడు ఎస్‌కే.యాకూబ్ ఆధ్వర్యంలో గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశ వర్కర్లు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యాకూబ్ మాట్లాడుతూ.. ఆశ వర్కర్లు ప్రభుత్వ ఆదేశాల మేరకు 2021-23 మధ్య మూడుసార్లు సర్వేలో పాల్గొన్నారని, 2024లో పల్స్ పోలియో కార్యక్రమంలో రెండు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే విడుదల చేయాలని కోరారు. వారికి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

పండ్ల వ్యాపారులు ఐక్యంగా ఉండాలి



పండ్ల వ్యాపారులకు వడ్డీ లేని రుణాలను అందజేస్తున్న మాజీ కౌన్సిలర్ షమీఉల్లా

కోదాడ టౌన్, డిసెంబర్ 3: పండ్ల వ్యాపారులు ఐక్యంగా ఉంటూ పరస్పర సహకారంతో సంఘాన్ని అభివృద్ధి చేసుకోవాలని పండ్ల వ్యాపారుల సంఘం గౌరవ అధ్యక్షుడు షేక్ బషీర్ అన్నారు. మంగళవారం కోదాడలోని సంఘం కార్యాలయంలో అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ షమీఉల్లాతో కలిసి సంఘ నిధి నుంచి పది మంది సభ్యులకు వడ్డీ లేని రుణాలను అందజేసి మాట్లాడారు. పండ్ల వ్యాపారులు బయట అధిక వడ్డీలకు డబ్బులు తీసుకొని నష్టపోకుండా సంఘం కల్పించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని, తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇస్మాయిల్, సుభాని, జానీ, జిలాని, సలీమా, లాల్‌బాబు, మోయిన్ పాల్గొన్నారు.